# నిర్వాసితులను మోసం చేసింది కాంగ్రెస్సే

- ముమ్మాటికీ ఆదుకుంటున్నది బీఆర్‌ఎస్సే
- గెలిచిన ఆరు నెలల్లోగా సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు



గుర్రవానిపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు. చిత్రంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, నాయకులు

వేములవాడ రూరల్, నవంబర్ 17: మిడ్‌మానేరు జలాశయంలో సర్వంకోల్పోయిన నిర్వాసితులను నిండా ముంచి.. మోసం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని.. ముమ్మాటికీ వారందరినీ ఆదుకున్నది బీఆర్‌ఎస్ మాత్రమేనని వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు స్పష్టం చేశారు. గురువారం ఆయన వేములవాడ మండలం అనుపురం, గుర్రవానిపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించి, మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన మిడ్‌మానేరు జలాశయాన్ని పెండింగ్‌లో పెట్టి, నిర్వాసితులకు సరైన ప్యాకేజీ ఇవ్వకుండా నిండాముంచిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రాజెక్టును పూర్తిచేసి, నిండా మునిగిపోయి అష్టకష్టాల్లో ఉన్న నిర్వాసితులందరినీ ఆదుకున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని స్పష్టంచేశారు. ఇంకో రూ.28కోట్లు కేటాయిస్తే ముంపు గ్రామాల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. అనుపురంలో బుడగజంగాల వాసులకు దళితబంధు, నాన్‌నోటిఫైడ్ ఇండ్ల పట్టాలు ఇప్పించడంతోపాటు ముంపు గ్రామాలు, గుర్రంవానిపల్లిలోని సమస్యలను గెలిచిన ఆరు నెలల్లోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాగా, ఎన్నికల ప్రచారానికి వచ్చిన చల్మెడకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఏను గు మనోహర్‌రెడ్డి, జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ, వైస్ ఎంపీపీ ఆర్సీ రావు, సర్పంచుల ఫోరం మం డలాధ్యక్షుడు ఊరడి రాంరెడ్డి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణదేవరావు, సర్పంచులు వెంకటరమణ రావు, గుర్రం లక్ష్మారెడ్డి, స్వయంప్రభ, రేగులపాటి రాణి, గ్రామశాఖ అధ్యక్షులు మెర్గు శ్రీనివాస్‌గౌడ్, లచ్చిరెడ్డి, కొమురవ్వ, రంగు రాములు, నరసింహారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



అనుపురంలో ఎన్నికల ప్రచారానికి హాజరైన మహిళలు

# సొంత గూటికి 'సావనపెల్లి'

- కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించిన రసమయి



రాకేశ్‌కు కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట, నవంబర్ 17: సీనియర్ నాయకుడు సావనపెల్లి రాకేశ్ శుక్రవారం మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ సమక్షంలో సొంతగూటికి (బీఆర్‌ఎస్) చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే రసమయి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం రసమయి మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడ్డ వారిని అధిష్ఠానం ఎప్పుడూ మరిచిపోదన్నారు. పార్టీని బలోపేతం చేసిన కార్యకర్తలకు తప్పకుండా పార్టీలో భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, మాజీ చైర్మన్ చింతపెల్లి వేణురావు, సర్పంచులు ముత్యం అమర్, గొడిసెల జితేందర్, సీనియర్ నాయకుడు గడ్డం నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్ పొన్నం శేఖర్, గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాగల శ్రీనివాస్, బత్తిని విప్లవ్, దయ్యాల రామకృష్ణ, శ్రీనివాస్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ

వేములవాడ రూరల్, నవంబర్ 17: అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటానని బాధిత కుటుంబానికి వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు భరోసానిచ్చారు. శుక్రవారం ఆయన వేములవాడ మండలం గుర్రవానిపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో వంగపల్లి లక్ష్మి తన మనవడి ఆరోగ్యం బాగాలేదని చల్మెడకు తెలుపగా, ఆయన వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందజేశారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, మెరుగైన చికిత్స అందిస్తామని హామీఇచ్చారు. ధైర్యంగా ఉండాలని, ఎలాంటి ఇబ్బంది కలిగిన తనకు సమాచారం ఇవ్వాలని వారికి సూచించారు. ఆయన వెంట జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, తదితరులు ఉన్నారు.

## అభ్యర్థుల ఖర్చులు పక్కాగా నమోదు చేయాలి

కలెక్టరేట్, నవంబర్ 17: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు మణిగండ సామి సూచించారు. శుక్రవారం ఆయన సిరిసిల్ల, వేములవాడ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో అభ్యర్థుల రోజువారీ అకౌంట్లను తనిఖీ చేశారు. క్రిమినల్ ఆంటిసిడెం ట్స్, సీ-విజిల్, సువిధ, ఎంసీఎంసీ తదితర అంశాల గురించి సిబ్బందికి వివరించారు. మొదటి తనిఖీకి రానివారికి 24 గంటల్లోగా నోటీసులు జారీ చేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ఆనంద్‌కుమార్, మధుసూదన్, జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ ప్రత్యేకాధికారి స్వప్న, నోడల్ అధికారి రామకృష్ణ, డీపీఆర్‌వో మామిండ్ల దశరథం, లేబర్ అధికారి రఫీ, చేనేత, జౌళిశాఖ అధికారి సాగర్, లైజన్ అధికారి నర్సింహులు, తదితరులు ఉన్నారు.

# బీఆర్‌ఎస్‌కే మా సంపూర్ణ మద్దతు

- టీవీఎస్ జిల్లా కోఆర్డినేటర్ నడిమెట్ల శ్రీనివాస్




సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ వికాస సమితి జిల్లా కోఆర్డినేటర్ నడిమెట్ల శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, నవంబర్17: అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ వికాస సమితి జిల్లా కోఆర్డినేటర్ నడిమెట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండవర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. తొమ్మిదిన్నర ఏండ్ల కేసీఆర్ పాలన లో రాష్ట్రం అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షే మం కొనసాగాలంటే మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిది అని చెప్పారు. ప్రలోభాలకు లొంగి ఓటును వృథా చేసుకోవద్దని సూచించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో సీఎం కేసీఆర్ తెలంగాణను దేశంలోనే అగ్రభాగాన నిలిపారన్నారు. కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. నోట్ల కట్టలతో దొరికిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణను అభివృద్ధి చేస్తానంటే ప్రజలు ఏవిధంగా నమ్ముతారన్నారు. టికెట్లు అమ్ముకున్న చరిత్ర రేవంత్‌రెడ్డిదేనని స్పష్టం చేశారు. కులాలు, మతాల పేరుతో రాజకీయం చేస్తున్న వారిని ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్రంలో హన్మంతుడి గుడి లేని గ్రామం లేదు.. సంక్షేమ పథకం పొందని ఇల్లు లేదన్నారు. పారిశ్రామిక, ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగావకాశాలు కల్పించారని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే బీఆర్‌ఎస్‌కు ఓటేయాలని, కులాల కుమ్ములాటలు, మతాల మంటలు కావాలంటే ఇతరులకు ఓటు వేయాలని సూచించారు. రాష్ట్రాన్ని ఢిల్లీ కాళ్ల వద్ద పెడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుందని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లు గల్లా ఎగరేసుకుని బతికామని, అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో వడ్నాల శేఖర్, సుందిళ్ల రాజన్న, నడిమెట్ల శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్‌గౌడ్, ఆంజనేయులు, బోడ రమేశ్, కొంపల్లి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై..



- బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్, బీజేపీ నేతలు
- కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

వినోద్‌కు కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్ల టౌన్/వీర్నపల్లి, నవంబర్17: మంత్రి కేటీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై తంగళ్లపల్లి, వీర్నపల్లి మండలాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్ లో చేరుతున్నారని జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నేత బాలసాని పరశురాములుగౌడ్ ఆధ్వర్యంలో 30మంది నాయకులు, వీర్నపల్లికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు న్యాత వినోద్ ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కా ల రామారావు, బీఆర్‌ఎస్ సీనియర్ నేత పుర్మాణి రాంలింగారెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆగయ్య మాట్లాడుతూ, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. సిరిసిల్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవడంతోపాటు మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవడంలో ప్రతిఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ వీర్నపల్లి జడ్పీటీసీ గుగులోత్ కళావతి, తంగళ్లపల్లి బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, పడిగెల రాజు, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, సింగిల్ విండో చైర్మన్ బండి దేవదాస్, నేతలు మోతె మహేశ్, తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్, కర్నె బాలయ్య, రాంరెడ్డి, పుర్మాణి లక్ష్మారెడ్డి, వీర్నపల్లి మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, నాయకులు రంజిత్, రామస్వామి, రాజు, పొన్నం దేవరాజు, నలిమేటి చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# మాటిస్తున్న.. సారును మరువను

- మంత్రి కేటీఆర్‌కు రుణపడి ఉంటాం
- ముక్తకంఠంతో చెప్పిన వృద్ధుడు

గంభీరావుపేట, నవంబర్ 17: మండల కేంద్రంలోని దోసలగూడెం కాలనీకి చెందిన జెల్ల ఎల్లయ్య అనే వృద్ధుడు శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తన ఇంటికి వెళ్లిన సర్పంచ్ కటకం శ్రీధర్ చేయిపట్టుకుని 'మాటిస్తున్న నేను సారును మరువనని' ముక్తకంఠంతో చెప్పాడు. సీఎం కేసీఆర్, కేటీఆర్ సారు దయతో నాకు వృద్ధాప్య పింఛన్ ₹2,016, రైతుబంధు ద్వారా ఏడాదికి ₹26వేలు, నా బిడ్డ పెండ్లికి కల్యాణలక్ష్మి ద్వారా ₹51వేలు అందించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని జన్మలో మరువనని సర్పంచ్ చేతిపట్టుకుని ఎల్లయ్య మాటిస్తూ.. మా కుటుంబం రుణపడి ఉంటుందని చెప్పాడు. మాకు ఇంత సాయం చేసిన సారుకు మాలాంటి కుటుంబాల ఆశీర్వాదం ఉంటుందన్నాడు.

'సారుకు మాటిస్తున్న' అని సర్పంచ్ కటకం శ్రీధర్ చేయిపట్టుకుని చెబుతున్న వృద్ధుడు ఎల్లయ్య ➤

